## సత్ప్రవర్తనతో మెలగాలి

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 2 : నేరాలకు పాల్పడితే జైలు శిక్ష తప్పదని రామగుండం కమిషనర్ శ్రీనివాస్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పోలీస్‌స్టేషన్లలో నమోదైన 49 కేసుల్లో 80 మంది నిందితులకు జైలు శిక్షతో పాటు రూ.59వేల జరిమానా విధించినట్లు పేర్కొన్నారు. ఆరు నెలలుగా 8208 డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు కాగా, కోర్టులో 1652 మంది మందుబాబులకు రూ.24,33,500 జరిమానా విధించినట్లు తెలిపారు. ఇందులో 11 మందికి జైలు శిక్ష పడిందని, జూలై 1వ తేదీ నుంచి కొత్త చట్టాలు అమల్లోకి వచ్చినందున సత్ప్రవర్తనతో మెలగాలని సీపీ సూచించారు.

## నూతన కమిటీ

చెన్నూర్, ఆగస్టు 2 : చెన్నూర్ మండల ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకున్నట్టు జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ అజీజ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గౌరవాధ్యక్షుడిగా బొమ్మ జగన్మోహన్‌రెడ్డి, అధ్యక్షుడిగా కొరళ్ల శ్యాంసుందర్‌రెడ్డి, ఉపాధ్యక్షుడిగా మహ్మద్ ఇబ్రహీం జలాల్, ప్రధాన కార్యదర్శిగా ఖాజాఖమ్రుద్దీన్, సహాయ కార్యదర్శిగా మణినడార్, కోశాధికారిగా చల్ల సుధాకర్‌రెడ్డి, ప్రచార కార్యదర్శిగా శ్రావణ్‌రెడ్డి, సభ్యులుగా ప్రవీణ్, అనీశ్, నేరళ్ల అశోక్, రమ, పున్నం చంద్, సలహాదారుడిగా ఎండీ ఫయాజుద్దీన్‌ను ఎన్నుకున్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లెత్తుల రాజేంద్రపాణి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఉపేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు ఆయన తెలిపారు.

## పట్టణంలో డ్రై డే ఫ్రై డే

కాగజ్‌నగర్, ఆగస్టు 2 : కాగజ్‌నగర్ పట్టణంలోని పలు కాలనీల్లో శుక్రవారం డ్రై డే ఫ్రై డే నిర్వహించారు. పలు కాలనీల్లో తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ క్రాంతి, డీఎంసీ మోతీరాం, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

## విద్యార్థులకు అవగాహన

శ్రీరాంపూర్, ఆగస్టు 2 : శ్రీరాంపూర్ కృష్ణకాలనీలోని కేరళ మోడల్ హైస్కూల్‌లో శుక్రవారం విద్యార్థులకు మాదక ద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్ నిర్మూళనపై ఎస్ఐ సంతోష్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హాజీపూర్, ఆగస్టు 2 : మండలంలోని మౌంట్ కార్మెల్ పాఠశాలలో భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఎస్ఐ గోపతి సురేశ్ అవగామన కల్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి తిరుపతి, పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డెంగ్యూ ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి



హాజరైన అధికారులు

నస్పూర్, ఆగస్టు 2 : డెంగ్యూ ప్రబలకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి క్రిస్టియానా జెడ్ చెంగ్తు పేర్కొన్నారు. హైదరాబాద్ నుంచి శుక్రవారం రాష్ట్ర వైద్యారోగ్య శాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్‌తో కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అదనపు కలెక్టర్లు, పంచాయతీ, వైద్యా ఆరోగ్య శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఫ్రై డే డ్రై డే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలన్నారు. విద్యార్థులకు వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. 5 నుంచి 9వ తేదీ వరకు నిర్వహించనున్న స్వచ్ఛదనం-పచ్చ దనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో డీపీవో వెంకటేశ్వర్‌రావు, ఆరోగ్య శాఖ ప్రోగ్రాం అధికారి అనిత, ప్రసాద్, ప్రభుత్వ దవాఖాన పర్యవేక్షకులు హరిశ్చంద్రారెడ్డి, వైద్యాధికారులు, మున్సిపల్ కమిషనర్లు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులు నిర్వహించాలి

తాండూర్, ఆగస్టు 2 : పారిశుధ్య పనుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించవద్దని ఎంపీడీవో పీ శ్రీనివాస్, ఎంపీవో అనిల్‌కుమార్ పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని రాజీవ్‌నగర్, ద్వారకాపూర్, కాసిపేట గ్రామాల్లో శుక్రవారం సందర్శించి, సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలో, గ్రామంలో డ్రై డే నిర్వహించారు. కార్యదర్శులు, సిబ్బంది ఉన్నారు.





జీజీహెచ్‌లో, ఎంసీహెచ్‌లో పేరుకుపోయిన చెత్తకుప్పలు

# జీజీహెచ్, ఎంసీహెచ్‌లో చెత్తకుప్పలు

### పేరుకుపోతున్న మెడివేస్ట్, ప్లాస్టిక్ వ్యర్థాలు

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 2 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జనరల్ దవాఖాన(జీజీహెచ్), మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రం (ఎంసీహెచ్) ఆవరణలో చెత్త కుప్పలుతెప్పలుగా పేరుకుపోయింది. అధికారుల పర్యవేక్షణాలోపం, శానిటేషన్ సిబ్బంది నిర్లక్ష్యంతో మినీ డంప్ యార్డులను తలపిస్తున్నది. వైద్యానికి ఉపయోగించిన గ్లూకోజ్ బాటిళ్లు, సిరంజీలు, గ్లౌజ్‌లు ఇతరాత్ర మెడీవేస్ట్‌తో పాటు రోగుల బంధువులు తీసుకవచ్చిన ఆహారంతో నిండుకొని పెద్దఎత్తున దుర్వాసన వెదజల్లుతున్నది. ఈగలు, దోమలు వృద్ధి చెంది దవాఖానకు వచ్చేవారికి కొత్తరోగాలను తెచ్చిపెట్టే పరిస్థితి తయారైంది. వ్యాధుల బారిన పడకుండా పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచనలు చేసే వైద్యారోగ్య శాఖ అధికారులు, వైద్యులకు ఇది కనిపించడంలేదా అని ఇక్కడికి వచ్చే రోగులు ప్రశ్నిస్తున్నారు. గత నెల 6న మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు ఎంసీహెచ్ సందర్శనకు వస్తున్నారని తెలుసుకున్న అధికారులు ఆగమేగాల మీద చెత్తను ఎత్తివేయించారు. (ఎమ్మెల్యే వస్తున్నారనే చెత్తను తొలగించారు అని మరుసటిరోజు 'నమస్తే తెలంగాణ' వెలుగులోకి తీసుకవచ్చింది).

## గ్రామాల్లో ప్రత్యేకాధికారుల పర్యటన

లక్షెట్టిపేట, ఆగస్టు 2 : మండలంలోని వివిధ గ్రామాల్లో మండల ప్రత్యేక అధికారి శంకర్ శుక్రవారం ఆకస్మికంగా పర్యటించారు. కొలాంగూడాలో వెంకట్రావుపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని, ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి ఇప్పటి వరకు ఉపాధ్యాయులు బోధించిన విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. గూడెంలో ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. వ్యవసాయ అధికారి ప్రభాకర్‌తో కలిసి పట్టణంలోని పలు ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీ చేశారు. అలాగే బ్యాంక్ అధికారులతో మాట్లాడి, ఇప్పటి వరకు మండలంలో ప్రభుత్వం అందించిన రుణమాఫీ వివరాలు తెలుసుకున్నారు. ఆఫీసర్ వెంట ఎంపీడీవో సరోజ, వైద్యురాలు సుమలత, ఏపీవో వెంకటరమణ, ఎంపీవో శ్రీనివాస్, కార్యదర్శులు హరికృష్ణ, మౌనిక, ఫీల్డ్ అసిస్టెంట్లు మురళి, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

కాసిపేట, ఆగస్టు 2 : కాసిపేట మండలంలోని వివిధ గ్రామాల్లో మండల ప్రత్యేక అధికారి మడావి గంగారం సుడిగాలి పర్యటన చేశారు. దేవాపూర్ జీపీ పరిధి ఆదివాసీ రాంపూర్ హాబిటేషన్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక వైద్య శిబిరాన్ని సందర్శించారు. డ్రై డే ఫ్రై డే కార్యక్రమాన్ని చేపట్టారు. దేవాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో అభివృద్ధి పనులను పరిశీలించారు. గడువు పూర్తయ్యిందని, వెంటనే పనులు పూర్తి చేయాలని గ్రామ సమైఖ్య సంఘాలను ఆదేశించారు. దేవాపూర్ యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను సందర్శించి, రుణమాఫీపై ఆరా తీశారు. అనంతరం దేవాపూర్ పరిధి రాంపూర్ హాబిటేషన్‌లో బండారి రాజశేఖర్ ఫర్టిలైజర్‌ను తనిఖీ చేశారు. ఆయన వెంట మండల డీఎల్పీవో, ఎంపీవో సఫ్దర్ అలీ, వ్యవసాయాధికారి వందన, కార్యదర్శి కవిత, హెచ్ఎం రాథోడ్ రమేశ్, సిబ్బంది, వైద్య సిబ్బంది ఉన్నారు.

### 'స్వచ్ఛదనం పచ్చదనం'

## విజయవంతం చేయాలి

కెరమెరి, జూలై 2: రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ పేర్కొన్నారు. ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నెల 5 నుంచి 9వరకు నిర్వహించే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. తహసీల్దార్ దత్తు ప్రసాద్‌రావు, ఎంపీడీవో అమ్జద్‌పాషా, ఏవో గోపికాంత్‌తో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.


జైపూర్, ఆగస్టు 2 : ఐకేపీ కార్యాలయంలో ఐకేపీ సిబ్బంది, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ, కార్యదర్శులు, వైద్యసిబ్బందితో ఎంపీడీవో సత్యనారాయణ అవగాహన నిర్వహించారు. ఎంపీవో శ్రీపతి బాపు, ఎంఈవో రాధాకృష్ణ, కుందారం మెడికల్ ఆఫీసర్ శ్రావ్య సిబ్బంది పాల్గొన్నారు.

జన్నారం, అగస్టు 2 : ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులు, హెల్త్ అధికారుల కు మండల స్పెషల్ అఫీసర్ ఎస్ కిషన్ అవగాహన కల్పించారు. ఎంపీడీవో శశికళ, ఎం ఈవో విజయ్‌కుమార్, ఏవో సంగీత, ఎంపీ వో జలెందర్, కార్యదర్శులు పాల్గొన్నారు.

కోటపల్లి, ఆగస్టు 2 : ఎంపీడీవో కార్యాలయంలో ఇన్‌చార్జి ఎంపీడీవో ముల్కల్ల సత్యనారాయణ రెడ్డి, పీహెచ్‌సీ వైద్యాధికారిణి అరుణశ్రీ, పశువైద్యాధికారిణి అరుణ, ఏపీవో బాలయ్య, కార్యదర్శులు, ఉపాధి సిబ్బందితో మండల ప్రత్యేకాధికారి వనోద్ సమావేశం నిర్వహించారు.

సిర్పూర్(టీ), ఆగస్టు 2 : ఎంపీడీవో కార్యాలయంలో కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బందితో ఎంపీడీవో సత్యనారాయణ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తహసీల్దార్ శ్రీనివాస్, ఎఫ్ఆర్వో పూర్ణచందర్‌రావు, డిప్యూటీ తహసీల్దార్ బక్కయ్య, వైద్యురాలు నవత, శివ, ఐకేపీ ఏపీఎం దుర్గయ్య, ఐకేపీ సిబ్బంది, ఫీల్డ్ అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## 15న దుకాణాల కేటాయింపు



మాట్లాడుతున్న కలెక్టర్ కుమార్ దీపక్

బెల్లంపల్లి, ఆగస్టు 2 : బెల్లంపల్లి నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవన సముదాయాన్ని ఆగస్టు 15న ప్రారంభించి, అదేరోజు మంత్రి ద్వారా లబ్ధిదారులకు దుకాణాలు కేటాయిస్తామని కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం కౌన్సిల్ సభ్యులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే గడ్డం వినోద్‌తో కలిసి మాట్లాడారు. ముందుగా 25 ఏండ్ల నుంచి వ్యాపారం చేస్తున్న వారికి ప్రాధాన్యమిస్తున్నట్లు తెలిపారు. సమావేశం అనంతరం బయటకు వస్తున్న ఎమ్మెల్యేను కొందరు వ్యాపారులు కలిసి, తమకు కూడా దుకాణాలు కేటాయించాలని కోరారు. అనంతరం సింగరేణి ఏరియా దవాఖానను కాపాడాలని కోరుతూ దవాఖాన పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించారు. వెంటనే ఎమ్మెల్యే సంబంధిత సింగరేణి ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి, పరిస్థితిని వివరించారు. సీఎండీ, ఉన్నతాధికారులతో మాట్లాడి, దవాఖానకు పూర్వవైభవం తీసుకువస్తానని తెలిపారు.

వంశీకృష్ణ జయంతిని పురస్కరించుకొని ఎన్ఆర్ఐ తోడే వెంకటకృష్ణారెడ్డి సహకారంతో తాపీ సంఘం భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో నియోజకవర్గంలోని యువతకు ఎమ్మెల్యే క్రికెట్ కిట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు మునిమంద రమేశ్, ముడిమడుగుల మహేందర్, కౌన్సిలర్లు కొక్కెర చంద్రశేఖర్, షేక్ అఫ్సర్ తదితరులు పాల్గొన్నారు.

**అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం**

నెన్నెల, ఆగస్టు 2 : మండలాన్ని మరింత అభివృద్ధి చేస్తానని బెల్లపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. మండల కేంద్రంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించారు. ఆయన వెంట మండల నాయకులు గట్టు మల్లేశ్, హరీశ్ గౌడ్, మాజీ ఎంపీపీ తారాచంద్, తోట శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ రమేశ్, గట్టు బానేశ్, బెల్లంపల్లి ఆర్డీవో హరికృష్ణ, ఎంపీడీవో దేవేందర్, తహసీల్దార్ రమేశ్, తిరుపతి రెడ్డి, చెన్నోజి శంకరయ్య, మాజీ సర్పంచ్ తోట సుజాత, మల్లిక తదితరులు పాల్గొన్నారు.

## సద్వినియోగం చేసుకోండి

కోటపల్లి, ఆగస్టు 2 : తపాలా శాఖ ద్వారా అందిస్తున్న సేవలను సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల జిల్లా పోస్టల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ రాథోడ్ రామారావ్ అన్నారు. మల్లంపేటలో డాక్ కమ్యూనిటీ డెవలప్‌మెంట్ ప్రోగాం నిర్వహించి, గ్రామస్తులతో మాట్లాడారు. కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ రాజాబాపు, పోస్టల్ సిబ్బంది భరత్ కుమార్, శ్రావణ్, కొంకటి లక్ష్మణ్, ఐత రాజేశ్, మేడ తిరుపతి రెడ్డి, రాందేవ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

తాండూర్, ఆగస్టు 2 : డాక్ చాపాల్ కార్యక్రమంలో భాగంగా ద్వారకాపూర్ బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ ఆవరణలో తపాలా శాఖలోని పొదుపు పథకాలు, ఇన్సూరెన్స్ గురించి సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ విక్రమ్ గ్రామస్తులకు అవగాహన కల్పించారు. బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ కే అంజన్న, మాజీ సర్పంచ్ మాసాడి శారద, పోస్టల్ ఉద్యోగులు అబ్దుల్లా, మాసాడి గోపాల్, పెద్దులు, సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

కెరమెరి, జూలై 2 : గ్రామాల్లో పోస్టల్‌శాఖ అందించే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల తపాలశాఖ అధికారి వెంకటస్వామి అన్నారు. గోయగాంలో పోస్టల్‌శాఖ ద్వారా అందించే పథకాలు, సేవలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సబ్ డివిజన్ అధికారి రాహుల్ సేన్‌తో పాటు మండలంలోని బీపీఎంలు, పోస్టల్ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

నస్పూర్/శ్రీరాంపూర్, ఆగస్టు 2 : మంచిర్యాల, శ్రీరాంపూర్‌లోని ప్రభుత్వ ఐటీఐ కళాశాలల్లో మూడోదఫా అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాళ్లు రమేశ్, సుజాత శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024, ఆగస్టు 1 నాటికి 14 ఏండ్లు నిండిన వారు అర్హులని పేర్కొన్నారు. ఈ నెల 12లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అర్హులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## 100 శాతం అక్షరాస్యతకు కృషి

దండేపల్లి, ఆగస్టు 2 : దండేపల్లి మండలం కొర్విచెల్మ జీపీలో 100 రోజుల్లో 100 శాతం అక్షరాస్యత సాధించేందుకు చర్యలు తీసుకుంటామని జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్ అన్నారు. జిల్లా వయోజన విద్య ఆధ్వర్యంలో పీపుల్స్ ఎడ్యూకేషన్ ట్రస్ట్ సౌజన్యంతో శుక్రవారం దండేపల్లి జడ్పీ పాఠశాలలో మండల ప్రత్యేకాధికారి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకుడు పోటు రవీందర్‌రెడ్డితో కలిసి 100 రోజుల్లో 100శాతం అక్షరాస్యత, 100 రోజుల కుట్టు శిక్షణ కార్యక్రమంపై సమావేశం నిర్వహించారు. గ్రామంలోని 154 మందికి అవగాహన కల్పించారు. అనంతరం హెచ్ఎం చిన్నయ్యకు నమూనా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రవీందర్‌రెడ్డి, పీపుల్స్ ఎడ్యూకేషన్ ట్రస్ట్ ఉమ్మడి జిల్లా కన్వీనర్ రెడ్డిమల్ల ప్రకాశం, డీఆర్పీ కొండు రామన్న, కార్యదర్శి, సిబ్బంది ఉన్నారు.

## కేజీబీవీలో బోనాల పండుగ

దండేపల్లి, ఆగస్టు 2 : దండేపల్లి కేజీబీవీలో శుక్రవారం ఆషాఢ బోనాల ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. పోచమ్మ తల్లికి బోనాలు సమర్పించారు. అనంతరం పాఠశాలలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పోతరాజులు, అమ్మవారి వేషధారణలతో విద్యార్థులు ఆకట్టుకున్నారు. విద్యాలయ ప్రత్యేకాధికారి మంజుల, సిబ్బంది ఉన్నారు.

## పోలీసుల పల్లె నిద్ర

కన్నెపల్లి, ఆగస్టు 2 : భీమిని మండలం చిన్నగుడిపేటలో గురువారం రాత్రి పోలీసులు పల్లె నిద్ర చేపట్టారు. గ్రామస్తులతో ఎస్ఐ మాట్లాడారు. కార్యక్రమంలో ఏఎస్ఐ తిరుపతి, గ్రామస్తులు, పోలీసులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

లక్షెట్టిపేట, ఆగస్టు 2 : పాత కొమ్ముగూడెంలో వెంకట్రావుపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సుమారు 120 మందికి పరీక్షలు చేసి, మందులు అందజేసినట్లు వైద్యాధికారి సతీశ్ తెలిపారు. కార్యదర్శి రాజశేఖర్, హెల్త్ సూపర్‌వైజర్ గపూర్, ఏఎల్‌హెచ్‌పీ అక్షయ, ఏఎన్ఎంలు పద్మావతి, సుమతి, ఆశ కార్యకర్తలుపాల్గొన్నారు.

## బిడ్డకు ముర్రుపాలే శ్రేష్ఠం

హాజీపూర్, ఆగస్టు 2 : పుట్టిన బిడ్డకు ముర్రుపాలే శ్రేష్ఠమని మహిళా సాధికారక హబ్ ఫైనాన్సియల్ లిటరసీ అధికారి లిప్సిక అన్నారు. జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో దొనబండలో మహిళలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేందర్, ఏఎన్ఎం వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

లక్షెట్టిపేట, ఆగస్టు 2 : పట్టణంలోని 14వ వార్డు అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ చింత సువర్ణ, దవాఖాన వైద్యులు కృష్ణ, అంగన్‌వాడీ కార్యకర్తలు శంకరమ్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

దండేపల్లి, ఆగస్టు 2 : దండేపల్లి అంగన్‌వాడీ కేంద్రం-1లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. సూపర్‌వైజర్ వెంకటలక్ష్మి అంగన్‌వాడీ టీచర్ కళావతి, గర్భిణులు, బాలింతలుఉన్నారు.

## ఆదిపరాశక్తి ఆలయంలో పూజలు

సీసీసీ నస్పూర్, ఆగస్టు 2 : ఆషాఢమాసం చివరి శుక్రవారం సందర్భంగా నస్పూర్ మున్సిపాలిటీ తీగల్‌పహాడ్ రాంనగర్ ఏరియాలోని ఆదిపరాశక్తి భువనేశ్వరి మాత ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అర్చకులు రఘు మహారాజ్, సాయిప్రసన్న ఆధ్వర్యంలో అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చనలు, పల్లకీ సేవా చేశారు. మహిళల కోలాటాల ప్రదర్శన ఆకట్టుకున్నది. కాగా 4న నిర్వహించే ఆషాఢ బోనాల జాతరను విజయవంతం చేయాలని ఆలయ కమిటీ అధ్యక్షుడు వంగల దయానంద్, వంగల వివేకానంద కోరారు.

## సమస్యలు పరిష్కరించాలి

సీసీసీ నస్పూర్, ఆగస్టు 2 : విలేజ్ నస్పూర్‌లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలోని సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాల ఆవరణలో విద్యార్థులతో కలిసి నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఈదునూరి అభినవ్, పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి శ్రీకాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కన్వీనర్ సన్నీగౌడ్ మాట్లాడుతూ.. పాఠశాలలో 200 మంది విద్యార్థులు చదువుకుంటున్నారన్నారు. గదుల్లో బెంచీలు లేవని, అపరిశుభ్ర వాతావరణం నెలకొన్నదని, వాష్ రూమ్స్, తాగునీటి సౌకర్యం లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరవింద్‌రెడ్డి, తిరుపతి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దరఖాస్తుల ఆహ్వానం

దండేపల్లి, ఆగస్టు 2 : దండేపల్లి మండలం లింగాపూర్ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ విద్యార్థులకు బాటనీ, 9, 10వ తరగతి విద్యార్థులకు బయాలజీ ఆంగ్ల మాధ్యమంలో బోధించేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ నాగవర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎమ్మెస్సీ (బాటనీ)లో కనీసం 50 శాతం మార్కులు, బీఎడ్ పూర్తి చేసిన వారు 6వ తేదీలోగా బయోడేటా ఫారం, సంబంధిత విద్యార్హతల జిరాక్స్ కాపీలతో పాఠశాలలో సంప్రదించాలని సూచించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

## సబ్ రిజిస్ట్రార్ బాధ్యతలు

హాజీపూర్, ఆగస్టు 2 : మంచిర్యాల సబ్ రిజిస్ట్రార్‌గా బీ ప్రియాంక శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. పెద్దపల్లి జిల్లా మంథని నుంచి బదిలపై వచ్చారు. దస్తావేజుల లేకరులు పుష్పగుచ్ఛం అందజేసి, స్వాగతం పలికారు. దస్తావేజు లేకరుల అధ్యక్షుడు దీపక్ ఉపాధ్యాయతో పాటు, దస్తావేజు లేకరులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రేషన్ బియ్యం సజావుగా పంపిణీ చేయాలి

తాండూర్, ఆగస్టు 2 : రేషన్ డీలర్లు సమయపాలన పాటించి, లబ్ధిదారులకు బియ్యం సజావుగా పంపిణీ చేయాలని తహసీల్దార్ ఇమ్రాన్ ఖాన్ సూచించారు. తహసీల్ కార్యాలయంలో శుక్రవారం మండలంలోని అన్ని రేషన్ షాపుల డీలర్లతో సమావేశం నిర్వహించారు. దుకాణాల్లో రేషన్ డీలర్ పేరు, మొబైల్ నంబర్, స్టాక్ నిల్వలు, పంపిణీ వివరాలతో బోర్డులు ఉంచాలన్నారు. డీటీ వీవీఆర్‌కేడీ ప్రసాద్, ఆర్ఐలు మురళీధర్, అంజన్‌కుమార్ ఉన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

చెన్నూర్ రూరల్, ఆగస్టు 2 : చెన్నూర్ మండలంలో శుక్రవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని కొమ్మెర ట్రాన్స్‌కో ఈఏ భాస్కర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొమ్మెర సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా రచ్చపల్లి, ఆస్నాద్, దుగ్నెపల్లి గ్రామాలకు ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ ఉండదని పేర్కొన్నారు. వినియోగదారులు సహకరించాలని కోరారు.

## ఐలమ్మ విగ్రహం ఏర్పాటు చేయాలి

మందమర్రి, ఆగస్టు 2 : మందమర్రి పట్టణంలోని ప్రధాన కూడలిలో తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని తెలంగాణ రజక వృత్తి దారుల సంఘం పట్టణాధ్యక్షుడు గంగరాజుల రాంచందర్ డిమాండ్ చేశారు. ఆయన మాట్లాడుతూ.. పట్టణంలో మడెలమ్మ ఆలయాన్ని నిర్మించాలని, రజకుల సమస్యలను పరిష్కరించాలన్నారు. అనంతరం సంఘం పట్టణ నూతన అధ్యక్షుడిగా ఎంపికైన రాంచందర్‌ను సన్మానించారు. సమావేశంలో రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాయిరాల రాములు, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సంగెపు హన్మంతు, నాయకులు రెడ్డిరాజుల శంకర్, సంగెపు తిరుపతి, గుడికందుల సమ్మయ్య, అడ్డూరి బాలయ్య, బొడ్డెపెల్లి సారయ్య, పెనుగొండ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఫొటో వీడియోగ్రాఫర్ల కమిటీ

సీసీసీ నస్పూర్, ఆగస్టు 2 : ఫొటో, వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ నస్పూర్, శ్రీరాంపూర్ మండల కమిటీని శుక్రవారం జిల్లా అసోసియేషన్ సభ్యుల సమక్షంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అగ్గ సాగర్, ప్రధాన కార్యదర్శిగా బాణాల రమణాచారి, కోశాధికారిగా రాజారమేశ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు నిర్వాహకులు ప్రకటించారు. తమకు మద్దతుగా నిలిచిన వారందరికీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఒకరి అరెస్ట్

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 2 : అత్తను హతమార్చిన కేసులో చున్నంబట్టీవాడకు చెందిన శాతం వెంకటేశ్‌ను అరెస్ట్ చేసి, రిమాండ్‌కు తరలించినట్లు పట్టణ సీఐ బన్సీలాల్ తెలిపారు. కుటుంబ గొడవల కారణంగా జూలై 13న రాత్రి నెల్లి విజయను ఆమె అల్లుడు శాతం వెంకటేశ్ కత్తితో పొడిచాడు. అనంతరం గొంతుకోసుకున్నాడు. దవాకానలో చేరగా, పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారణ ప్రారంభించారు. వెంకటేశ్ కోలుకొని శుక్రవారం హాస్పిటల్ నుంచి జగిత్యాలలోని తన అన్నయ్య ఇంటికి పారిపోయేందుకు మంచిర్యాల బస్టాండ్‌కు వెళ్లాడు. కాగా, పోలీసులు పట్టుకున్నారు. అతని వద్ద నుంచి బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం కోర్టులో హాజరుపర్చి, రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

## ప్రమాదకరంగా పెద్దవాగు వంతెన

కాగజ్‌నగర్, ఆగస్టు 2 : కాగజ్‌నగర్ మండలంలోని పెద్దవాగు వంతెన ప్రమాదకరంగా మారిందని బీఆర్ఎస్ సిర్పూర్ నియోజకవర్గ కన్వీనర్ లెండుగూరే శ్యాంరావు అన్నారు. శుక్రవారం నాయకులతో కలిసి పరిశీలించారు. వంతెన ప్రమాదానికి గురికాకముందే మరమ్మతులు చేపట్టాలని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రేకు వినతి పత్రం అందించారు. ఆయన వెంట బీఆర్ఎస్ ట్రేడ్ యూనియన్ కో కన్వీనర్ అంబాల ఓదెలు, నాయకులు మోయిన్, నక్క మనోహర్, ఆవుల రాజ్‌కుమార్, సలీం, కన్నయ్య, రాజు, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన ఉర్సు

తాండూర్, ఆగస్టు 2 : తాండూర్‌లోని సయ్యద్ మగ్దూంషా, మక్కుషా బాబాల వద్ద ఉర్సు గురువారం రాత్రి ముగిసింది. మండలంలోని ప్రముఖులు పాల్గొన్నారు. ముస్లిం పెద్దలతో కలిసి ప్రార్థనలు చేశారు. మహారాష్ట్ర, బెంగళూర్ నుంచి వచ్చిన బృందాలతో ఏర్పాటు చేసిన కవ్వాలి అలరించింది. మండలంలోని భక్తులతో పాటు చుట్టుపక్కల జిల్లాలు, మండలాలు, బల్లార్ష, చంద్రాపూర్, రాజురా, నాగ్‌పూర్ నుంచి పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

## మిషన్ భగీరథ కార్మికుల సమ్మె

కాగజ్‌నగర్, ఆగస్టు 2 : మిషన్ భగీరథ పథకంలో విధులు నిర్వర్తిస్తున్న ఏజెన్సీ కార్మికులు శుక్రవారం నుంచి సమ్మె ప్రారంభించారు. ఐదు నెలలుగా వేతనాలు అందకపోవడంతో సమ్మె చేస్తున్నట్లు స్పష్టం చేశారు. అధికారులు స్పందించి వేతనాలు అందించాలని డిమాండ్ చేశారు. కార్మికులు జంషీద్, అజర్, రమేశ్, షాకీర్, రమన్‌కుమార్, ఇర్ఫాన్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాస్థాయి పోటీలు

కాగజ్‌నగర్, ఆగస్టు 2 : జిల్లా విద్యా శాఖ ఆధ్వర్యంలో ప్రజ్ఞాన వికాస తరంగిని, ట్రస్మా సహకారంతో కాగజ్‌నగర్ పట్టణంలోని కాతిమా కాన్వెంట్ పాఠశాలలో జిల్లా స్థాయి వ్యాసరచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. జిల్లా నుంచి 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విద్యాశాఖ క్వాలిటీ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు దేవ భూషణం, ఫాతిమా కాన్వెంట్ ప్రిన్సిపాల్ రవిశంకర్ పాల్గొన్నారు.

## గ్రంథాలయ భవనం పరిశీలన

సిర్పూర్(టీ), ఆగస్టు 2 : సిర్పూర్(టీ) గ్రంథాలయ భవనాన్ని శుక్రవారం తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సత్యనారాయణ పరిశీలించారు. ఆవరణలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా పారిశుధ్య పనులు చేయించాలని కార్యదర్శికి సూచించారు. గ్రంథాలయ భవనం మరమ్మతుల నిమిత్తం పీఆర్ ఏఈను ఎస్టిమేట్ చేయాలని ఆదేశించారు.

## ట్రాఫిక్ సమస్యల పరిష్కారం దిశగా చర్యలు

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 2 : మంచిర్యాల జిల్లా కేంద్రంలో ఏర్పడుతున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని డీసీపీ భాస్కర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మార్కెట్ ఏరియా, ప్రధాన వ్యాపార సంస్థల కూడళ్లలో శుక్రవారం ఏసీపీ ప్రకాశ్‌తో కలిసి పర్యటించారు. ట్రాఫిక్ సమస్యలతో వినియోగదారులు పడుతున్న ఇబ్బందులను స్వయంగా తెలుసుకున్నారు. టౌన్ సీఐ బాన్సిల్ లాల్, ట్రాఫిక్ సీఐ సత్యనారాయణ ఎస్ఐ, సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ఇందిరా మార్కెట్ బంద్

కాగజ్‌నగర్, ఆగస్టు 2 : పట్టణంలోని ఇందిరా మార్కెట్ శనివారం బంద్ చేపడుతున్నట్లు కూరగాయల మార్చంట్ అసోసియేషన్ ప్రతినిధులు శుక్రవారం తెలిపారు. ఇందిరా మార్కెట్‌లో వ్యాపారం చేసే వ్యాపారి అరుట్ల గణేశ్ ఆరోగ్య సమస్య కారణంగా మృతి చెందిన నేపథ్యంలో సంతాపంగా బంద్ పాటిస్తున్నట్లు వారు స్పష్టం చేశారు.

## బీసీ డిక్లరేషన్ అమలు చేయాలి

సీసీసీ నస్పూర్, ఆగస్టు 2 : కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో శుక్రవారం సీసీసీ కార్నర్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు గుమ్ముల శ్రీనివాస్ మాట్లాడు తూ.. ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ సభలో కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత అమలు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని మండిపడ్డారు. బీసీ సమాజంలో కాంగ్రెస్ ప్రభుత్వా న్ని దోషిగా నిలబెడుతామని హెచ్చరించారు. నాయకులు అక్క ల రమేశ్, మాదరబోయిన రాజన్న యాదవ్, శ్రీపతి రాము లు, అంకం సతీశ్, శాఖపురి భీంసేన్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ సర్వీస్ కనెక్షన్ల మంజూరు

మంచిర్యాల అర్బన్, ఆగస్టు 2 : రైతులకు త్వరితగతిన వ్యవసాయ సర్వీస్ కనెక్షన్లను మంజూరు చేస్తున్నామని మంచిర్యాల సర్కిల్ ఎస్ఈ శ్రవణ్ కుమార్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023 డిసెంబర్ 1 నుంచి జూలై 31 వరకు 1495 సర్వీసులను మంజూరు చేసినట్లు, గతేడాదితో పోల్చుకుంటే 573 సర్వీసుల మంజూరు పెరిగిందని పేర్కొన్నారు. విద్యుత్ అధికారులు రైతులకు మరింత చేరువై, వారి సమస్యలను పరిష్కరించే దిశగా పొలం బాట కార్యక్రమాన్ని చేపట్టామని తెలిపారు.

## జన్నారం ఎంపీవోగా జలెందర్

జన్నారం, అగస్టు 2 : జన్నారం మండల ఎంపీవోగా జలెందర్ బాధ్యతలు చేపట్టినట్లు ఎంపీడీవో శశికళ తెలిపారు. ఇక్కడ పనిచేసిన సింగిడి రమేశ్.. రాజన్న సిరిసిల్ల జిల్లాకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో జలెందర్ శుక్రవారం బాధ్యతలు చేపట్టారు.

## మొక్కలు నాటిన అధికారులు

చెన్నూర్, ఆగస్టు 2 : చెన్నూర్ పట్టణంలో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో శుక్రవారం వనమహోత్సవం నిర్వహించారు. 13వ వార్డులో మొక్కలను నాటారు. అనంతరం ఇంటింటికీ మొక్కలను పంపిణీ చేశారు. వైద్య సిబ్బందితో కలసి ఇంటింటికి వెల్లి డ్రైడే నిర్వహించారు. వైస్ చైర్మన్ నవాజుద్దీన్, కమిషనర్ గంగాధర్, మున్సిపాల్ సిబ్బంది యశ్వంత్, సందీప్, ఆర్పీ లలిత, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

కౌటాల, ఆగస్టు 2 : కౌటాల పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ మధుకర్, పోలీసులు, విద్యార్థులతో కలిసి మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ తప్పకుండా మొక్కలు నాటాలని సీఐ సాదిక్ పాషా సూచించారు.

## ప్రభుత్వం పరిహారం అందించాలి

బెజ్జూర్, ఆగస్టు 2 : ప్రాణహిత ఉప్పొంగి వేల ఎకరాల్లో పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించాలని బెజ్జూర్ మాజీ జడ్పీటీసీ పాల్వాయి సుధాకర్ రావు డిమాండ్ చేశారు. వారంపాటు జలదిగ్బంధంలో ఉన్న మండలంలోని తలాయి, తిక్కపల్లి, భీమారం గ్రామస్తులకు నిత్యాసరాలు అందించాలని ఎమ్మెల్యే పాల్వాయి హరీశ్ బాబు అదేశించారు. 150 కుటుంబాలకు కూరగాయలు పంపిణీ చేశారు. మాజీ ఎంపీపీ కొప్పుల శంకర్, నాయకులు సామల తిరుపతి, మేస్త్రం రాజారాం, తాళ్ల రామయ్య, చంటి రమేశ్, బాచీర్ మంతయ్య, సురేశ్, ప్రభాకర్, భీమయ్య, నిలయ్య, శంకర్ పాల్గొన్నారు.

## కార్యదర్శుల బదిలీ

వేమనపల్లి, ఆగస్టు 2 : మండలంలోని బుయ్యారం, సుంపుటం, చామనపల్లి, దస్నాపూర్ కార్యదర్శులుగా మల్లేశ్, వెంకటేశ్, యాదగిరి, రజితను బదిలీ చేస్తూ శుక్రవారం కలెక్టర్ కుమార్ దీపక్ ఉత్తర్వులు జారీ చేశారు. దస్నాపూర్, సుంపుటం కార్యదర్శులు బదిలీపై వెళ్లగా, చామనపల్లి, బుయ్యారం పోస్టులు ఖాళీగా ఉన్నాయి.